గుడికుంట తండాలో రాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న ఎర్రబెల్లి

కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగం..

- హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
- అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు
- ఎకరాకు రూ.15 వేల చొప్పున పరిహారం అందించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, మే 6: ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు వాటిని నెరవేర్చడం లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. అకాల వర్షంతో మండలంలోని గుడికుంట తండా, హరిజన కాలనీల్లో పంట నష్టపోయిన రైతులతోపాటు దెబ్బతిన్న మామిడి తోటలను సోమవారం ఆయన పరిశీలించారు. పిడుగుపాటుతో అరూరి రమేశ్‌కు చెందిన 10 గొర్రెలు మృతి చెందగా బాధితుడిని పరామర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారుకు రైతులపై ప్రేమ ఉంటే తక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరారు. రైతాంగానికి పంట నష్టపరిహారం, రైతుబంధు నిధులిస్తే బీఆర్ఎస్ పక్షాన అడ్డుకోబోమన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డివి ఓట్ల రాజకీయాలు తప్ప రైతులపై ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల జీవితాలు ఆగమయ్యాయని ఎర్రబెల్లి తెలిపారు. సాగు నీరందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, ఆకాల వర్షంతో పంట నష్టం జరిగిందన్నారు. వర్షాలతో దెబ్బతిన్న వరి, మామిడికి ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించాలని ఎర్రబెల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల రూ.2 లక్షల పంట రుణాల రుణమాఫీ లేదని, కరెంట్ కోతలు తప్పడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో 11 విడుతలు రైతుబంధు పథకంలో రూ.72 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారన్నారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.10 వేల చొప్పున సాయం అందించారని గుర్తు చేశారు.

సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి మండల మాజీ కో ఆర్డినేటర్ వీరమనేని యాకాంతారావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, మాజీ సర్పంచ్ బానోత్ కాంతి యాకూబ్, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, పుస్కూరి పార్వతి రాజేశ్వర్‌రావు, ఎండీ నాసర్, కారుపోతుల వెంకటయ్య, కారుపోతుల వేణు, చంద్రయ్య, అబ్బాస్, బుజంగరావు, లక్ష్మణ్‌రావు, నారగోని ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రీడా కోచ్‌లతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 6 : వేసవి సీజన్ నేపథ్యంలో క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లాలోని 10 శిక్షణ శిబిరాలకు అవసరమైన క్రీడా సామగ్రిని సోమవారం జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో నిర్వాహకులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్, సాఫ్ట్ బాల్ క్రీడల్లో నైపుణ్యం ఉండేలా క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో బాలబాలికలు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బీ వెంకట్‌రెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రఘునాథపల్లి, మే 6 : మండలంలోని కోడూరుకు చెందిన దాసరి అజయ్ పిడుగుపాటుకు గురై మృతి చెందిన నేపథ్యంలో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను వర్ధన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు కత్తుల లక్ష్మీరవీందర్ దంపతులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

ఆర్థిక సాయం అందిస్తున్న లక్ష్మీరవీందర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, IDA ESURATHNAM (Old Name) R/o. H No.1-9-1431, Deen Dayal Nagar, Hunter Road, Hanumakonda, Warangal-506001. TS. Here by declare that I Have changed my name As **EDA YESU RATHNAM** (New Name) S/o.EDA YOBU
NT-334260

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- వరంగల్, భువనగిరి ఎంపీలుగా సుధీర్‌కుమార్, మల్లేశంను గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో గులాబీ శ్రేణులు

కామారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

గోపరాజుపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరుప్పుల, మే 7 : ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు. మండలంలోని కామా రెడ్డిగూడెంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధిని ఓటెయ్యాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ ఇన్‌చార్జి ఈదునూరి నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, కార్యదర్శి తాళ్లపల్లి మహేశ్, మాజీ సర్పంచ్ చింత సోమయ్య, బిళ్ల యాదవరెడ్డి, నాయకులు మరాఠి కృష్ణ, ఓడపల్లి రవి, దండు యాదగిరి, చింత లక్ష్మయ్య, శేఖర్‌రెడ్డి, దుద్దుల భాస్కర్, చింత పరుశరాములు, నరేందర్, ప్రవీణ్, ప్రశాంత్, యాకస్వామి ఉన్నారు. ఇదిలా ఉండగా నీర్మాలలో జిల్లా నాయకుడు పల్లా సుందరరారెడ్డి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, నాయకులు ఎడమ నర్సిరెడ్డి, బండ రవీందర్‌రెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి, ఇంటి నర్సిరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్, మే 6: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని గోపరాజుపల్లి, పెద్దరాంచర్ల, ఎర్రకుంట తండా, పెద్దపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశాయి. నాయకులు నక్క సత్తయ్య, ప్రవీణ్‌రెడ్డి, మంజుల, నర్సింహ, సుధాకర్, రాజు, అశీర్వాదం, రవి, దాసరి సిద్ధులు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో

రఘునాథపల్లి : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ ప్రజలను కోరారు. మండలంలోని పొట్టిగుబ్బడితండాలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి సోమవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమలుకు నోచని హామీలిచ్చిన కాంగ్రెస్, మతతత్వ బీజేపీని ఓడించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శాగ నాగరాజు, నాయకులు గూడ కిరణ్, శివరాత్రి రాజు, బిక్కు నాయక్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం మండలంలో విస్తృత ప్రచారం చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ఉపాధి హామీ కూలీల పని ప్రదేశానికి వెళ్లి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు నక్కల రవి, బండి రాంరెడ్డి, కొన్నె చంద్రయ్య, ముక్కెర రామస్వామి, మేకల రాజు, బెడుదం సుధాకర్, గోపగోని రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశం గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంకుషాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తుంటే అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య జాంలాల్ నాయక్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, చెన్నూరి సంజీవ, ఎడేల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, నాయకులు గోలి సతీశ్‌గుప్తా, ఎండీ ఖాసీం, పంగ కిరణ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, ఉట్ల రాంరెడ్డి, అంకం రాజారాం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చెప్యాల రాజశేఖర్, పోతరబోయిన ఏలేందర్, ప్రభుదాస్, ముక్కెర నరేందర్, మాదాసు శేఖర్, సంపత్, నాగరాజు, సాయికుమార్, సాంబరాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ జఫర్‌గఢ్, కూనూరు, సాగరం గ్రామాల్లో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ్మడపల్లి(జీ)లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీటి సమస్యకుతోడు కరెంట్ కోతలు నెలకొన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని వారు కోరారు. ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు వేల్పుల యాదగిరి, అశోక్, బోరగాని రాజుపాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ మాట్లాడుతూ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, ఎండీ అసీఫ్ పాల్గొన్నారు. నర్సింగాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, మాజీ ఉప సర్పంచ్ కప్పల శ్రీనివాస్, పనస రాజు, కప్పల రాజాలు, దండెంపల్లి సోమయ్య, ముత్యం మధు, చిత్తలూరి వెంకటయ్య, పనస యాకేశ్, ముత్యం భిక్షం, చిత్తలూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

నర్మెటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

సోమ్లతండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

తమ్మడపల్లి(జీ)లో ఉపాధి హామీ కూలీలతో నాయకులు

పొట్టిగుబ్బడితండాలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధిని అడ్డుకున్న కడియంకు గుణపాఠం చెప్పాలి

- అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన శ్రీహరికి రాజకీయ సమాధి తప్పదు
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, మే 6 : కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అవకాశవాదంతో కాంగ్రెస్‌లో చేరి కూతురు కావ్యను ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపినందున పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని శివునిపల్లి సిరిపురం గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అధ్యక్షతన జరిగిన స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాలకు సంబంధించిన సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతోపాటు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ కాకుండాఅడ్డుకున్నది కడియం శ్రీహరి అన్నారు. దేవాదుల సృష్టికర్త అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి తన హయాంలో ఒక్క ఎకరాకు సాగునీరు అందించినట్లు నిరూపిస్తే తమ పదవులకు రాజీనామా చేస్తానని పల్లా రాజేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని నెరవేర్చకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారని తెలిపారు. హామీలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను దూషిస్తూ సభల్లో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం : రాజయ్య

అవకాశవాదంతో కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరినంత మాత్రాన బీఆర్ఎస్‌కు నష్టం లేదని, పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఓడిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పోరాడిన సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

హైవేకు పక్కన సీత తండా సమీపంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు సంబంధించిన స్థలంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఆకుల కుమార్, తాటికొండ సురేశ్‌కుమార్, కర్ర సోమిరెడ్డి, మహేంధర్ రెడ్డి, జనగామ యాదగిరి, రాజన్‌బాబు, మాలోత్ రమేశ్ నాయక్, మాజీ సర్పంచ్‌లు రాజుకుమార్, మల్లేశం, ప్రసాద్, గుండె రంజిత్, పొన్న రంజిత్, మహిపాషా, గట్టు పావని, నీలం సుజాత పాల్గొన్నారు.

ముక్కోణపు పోటీలో బీఆర్ఎస్ విజయం ఖాయం

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్

దేవరుప్పుల, మే 6: వరంగల్ పార్లమెంట్ స్థానంలో ముక్కోణపు పోటీ జరుగుతుందని, దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ విజయం సాధిస్తారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ వస్తుందన్నారు. ఈ నెల 8న మండలంలోని 10 ఎంపీటీసీల పరిధిలో సమావేశాలు జరుగుతాయని, దీనికి మాజీ మంత్రి ఎర్రబెల్లి హాజరవుతారని ఆయన తెలిపారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, నాయకులు బస్వ మల్లేశ్, ధరావత్ రాంసింగ్, ఈదునూరి నర్సింహారెడ్డి, జోగు సోమనర్సయ్య, కారుపోతుల భిక్షపతి,కుతాటి నర్సింహులు, కోతి ప్రవీణ్, గొడుగు మల్లికార్జున్, కృష్ణమూర్తి, జేరిపోతుల సాయిలు, లొడంగి వెంకన్న పాల్గొన్నారు.

బ్రాంచిని ప్రారంభిస్తున్న ఎల్లయ్య

జఫర్‌గఢ్‌లో బీవోబీ సేవలు

జఫర్‌గఢ్, మే 6 : మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సమీపంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మినీ బ్రాంచిని మాజీ ఎంపీటీసీ మంచాల ఎల్లయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీవోబీ జఫర్‌గఢ్ శాఖ స్టేషన్ ఘన్‌పూర్ లో ఉండడంతో మండలంలోని ఆయా గ్రామాల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ క్రమంలో ఇక్కడ మినీ బ్రాంచి మంజూరు చేశారని ఎల్లయ్య తెలిపారు. ఖాతాదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎం నర్సింగం పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రాజ్

స్టేషన్ ఘన్‌పూర్, మే 6 : ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరగాలని, వీటిలో సాధారణ డెలివరీలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీశ్‌రాజ్ సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆయన పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి డెలివరీ అయ్యే వరకు ప్రభుత్వ దవాఖానలోనే వైద్యం అందించాలన్నారు. ప్రైవేట్ దవాఖానల్లో అనవసరంగా ఆపరేషన్లు చేసినట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య విధానపరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్ రాజు, అధికారులు మహేందర్, రవీందర్‌గౌడ్, సుధీర్‌కుమార్, సూపరింటెండెంట్ సంధ్యారాణి, డాక్టర్లు శంకర్, అశోక్, రజిత, జనార్దన్, ప్రసన్నకృష్ణ, సుమన్, సీహెచ్ఓ సాంబయ్య పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 6 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం), వీవీ ప్యాడ్ల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాడ్ల కమిషనింగ్ ప్రక్రియను సహాయ ఎన్నికల అధికారి పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను ఈవీఎం, వీవీ ప్యాడ్లలో అమరుస్తున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల నిఘాలో కమిషనింగ్ పనులకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మొత్తం 278 పోలింగ్ కేంద్రాలకు 1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు, 389 వీవీ ప్యాడ్లను 32 టేబుల్స్‌పై కమిషనింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, నోడల్ అధికారి అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో

స్టేషన్ ఘన్‌పూర్ : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకురాలు బండారి స్వాగత్ రన్వీర్‌చంద్ సోమవారం పరిశీలించారు. నియోజకవర్గ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమును, బ్యాలెట్ ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను, ఈవీఎంల కమిషనింగ్‌ను పర్యవేక్షించారు. ఎన్నికల కమిషన్ సూచనలను పాటించాలని, బ్యాలెట్ పేపర్ పొందుపరుచుటలో, వీవీ ప్యాట్‌లో అభ్యర్థుల గుర్తులకు సంబంధించిన పేపర్‌ను జాగ్రత్తగా పొందు పర్చాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి డీఎస్ వెంకన్నకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్, చిల్పూరు తహసీల్దార్లు డీ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సరస్వతి, డీటీ విజయకుమార్, ఎలక్షన్ డీటీ రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : ఎన్నికల నిర్వహణలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ల కమిషనింగ్ ఎంతో కీలకమని వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ అన్నారు. సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల(వెలుగు)పాఠశాలలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ల కమిషనింగ్‌ను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్, ఆర్వో రోహిత్ సింగ్‌తో కలిసి పరిశీలించారు. పాలకుర్తి నియోజకవర్గానికి 296 పోలింగ్ కేంద్రాలకు 25 శాతం రిజర్వ్‌తో కలుపుకోని 1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం రిజర్వ్‌తో కలుపుకోని 414 వీవీ ప్యాట్లు 36 టెబుల్లుగా కమిషనింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్

జనగామ చౌరస్తా, మే 6 : ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ జైలులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విక్రమ్ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని సూచించారు. ఖైదీల కేసులను వాదించడానికి న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుందని తెలిపారు. జైలులో ఉన్న లైబ్రరీతో పాటు ఆట వస్తువులను